బాలికల హాస్టల్ ఆకస్మిక తనిఖీ

హాస్టల్ వార్డెన్ ద్వారా వివరాలు తెలుసుకుంటున్న డాక్టర్ సంతోష్ కుమార్

నవాబుపేట, డిసెంబర్ 7 : వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతా లోపం కారణంగా ఇటీవల కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురై దవాఖానల్లో చికిత్స పొందిన సందర్భాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు తనిఖీల బాట పట్టారు. శనివారం మండల పరిధిలోని మాడల్ స్కూల్ ఆవరణలో ఉన్న బాలికల వసతి గృహాన్ని మర్పల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారి సంతోష్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులు ఉండే వసతి గృహంలోని ప్రతి గదిని, వారికి అందించే పండ్లు, కూరగాయలు, బియ్యం, ఉపయోగించే వంట పాత్రల పరిశుభ్రతతో పాటు వంటశాలను పరిశీలించారు. వంట చేసే కార్మికుల ఆరోగ్యంపై ఆరా తీశారు. మీరు ఆరోగ్యంగా ఉంటేనే విద్యార్థినులకు రుచికరమైన భోజనం అందించగలరని, ఆరోగ్యపరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అంతకు ముందు ఆయన మాట్లాడుతూ ఆహార భద్రత పరిశుభ్రతపై ప్రభుత్వ ఆదేశాల మేరకు మాడల్ స్కూల్‌లోని వాతావరణం, బాలికల వసతి గృహంలోని పరిస్థితులను వార్డెన్, ప్రిన్సిపాల్ ద్వారా తెలుసుకున్నామన్నారు. విద్యార్థినులకు వండిన ఆహారాన్ని ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ కేఎన్ కృష్ణకుమార్, ఉపాధ్యాయులు స్వప్న, ఉమాదేవి, యోగిత, వార్డెన్ నాగమణి, సిబ్బంది రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

పరిసరాల శుభ్రతే ముఖ్యం

మాట్లాడుతున్న పరిగి సీహెచ్‌సీ వైద్యుడు ప్రవీణ్‌కుమార్

కులకచర్ల, డిసెంబర్ 7 : పరిసరాల శుభ్రతే ముఖ్యమని సీహెచ్‌సీ వైద్యుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఉపాధ్యాయులు, వర్కర్లకు ఎస్‌వో దేవి ఆధ్వర్యంలో పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేజీబీవీలో వర్కర్లు, ఉపాధ్యాయులు పరిసరాల శుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే రోగాలు దరి చేరవన్నారు. విద్యార్థులు వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆయన సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. బియ్యం, కూరగాయలు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వో దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ ..

- పూడూరు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం
- ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేత

పూడూరు పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

పూడూరు, డిసెంబర్ 7 : విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎంఈవో సాయిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. మరికొందరు విద్యార్థులు ఉన్నతాధికారులుగా బాధ్యతలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈవో మాట్లాడుతూ.. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదన్నారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు పిల్లల నుంచి రోజూ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు అంజిలయ్య, రత్న, వెంకటేశం, పాఠశాల చైర్మన్ ఫరీదా, సంతోష, మాణిక్యచారి, పుష్పలత, లక్ష్మి, నిఖిల, అస్మాబేగం, సుమంత్, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

బాలికలకు సైకిళ్లు పంపిణీ చేసిన సర్వోదయ మిత్ర మండలి సభ్యులు

వికారాబాద్, డిసెంబర్ 7 : ప్రతి విద్యార్థీ చదువుకోవడానికి ఇబ్బందులు పడరాదనే ఉద్దేశంతోనే సైకిళ్లు పంపిణీ చేశామని సర్వోదయ మిత్ర మండలి ట్రస్టు సభ్యుడు కన్నె అశోక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని విద్యార్థినులకు సర్వోదయ మిత్ర మండలి ట్రస్టు ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలకు సైకిళ్లు సమకూర్చితే వారిలో శారీరక ఆరోగ్యంతో పాటు ఆత్మస్థైర్యం కూడా పెంపొందించగలమని పాఠశాల యాజమాన్యం ఓ ప్రతిపాదన చేసిందన్నారు. వారి అభ్యర్థన మేరకు హైదరాబాద్‌లోని రోటరీ క్లబ్, ఫ్లైడ్ రోటరీ క్లబ్ నిర్వాహకులు విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారని తెలిపారు. ఈ సైకిళ్లను పాఠశాలలోని విద్యార్థినులకు అందజేశామని తెలిపారు. ఈ సైకిళ్లను అందజేసిన రోటరీ క్లబ్ యాజమాన్యానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ నిర్వాహకులను సంప్రదించి పాఠశాల అభ్యర్థనను కార్యరూపం దాల్చేలా చేసిన సర్వోదయ మిత్ర మండలి ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు వేమారెడ్డి, రతన్, మహేందర్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించి వంటకాలను పరిశీలిస్తున్న చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, డిసెంబర్ 7 : పరిగిలోని మండల పరిషత్ కాంప్లెక్స్ సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డితో కలిసి చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. అక్కడ చేసిన వంటకాలను వారు పరిశీలించారు. అనంతరం పరిగిలోని అంబేద్కర్ భవన్‌లో ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో మూడు నెలలు ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న 60 మంది మహిళలకు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఎండీ క్షితితేజ, ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, తహసీల్దార్ ఆనంద్‌రావు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ స్టేషన్ల వివరాల జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీవో రామకృష్ణ

45 పంచాయతీలు.. 380 వార్డులు

కులకచర్ల, డిసెంబర్ 7 : ఉమ్మడి కులకచర్ల మండల పరిధిలోని 45 గ్రామ పంచాయతీలు, 380 వార్డులు ఉన్నాయని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ స్టేషన్ల వివరాల జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలో మొత్తం 50,097 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరిలో 25,084 మంది పురుషులు, 25009 మహిళలు, నలుగురు ఇతర ఓటర్లు ఉన్నారని తెలిపారు. మండలంలో 200మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 314 ఉన్నాయని, 201 నుంచి 400వరకు 66 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. మొత్తం 380 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో భాస్కర్‌గౌడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కనుల పండువగా విగ్రహాల ఊరేగింపు



ఎర్రగోవిందతండాలో విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

కులకచర్ల, డిసెంబర్ 7 : మండల పరిధిలోని ఎర్రగోవింద తండాలో శనివారం కాళికాదేవి, ఆంజనేయ స్వామి విగ్రహాల ఊరేగింపు కనుల పండువగా నిర్వహించారు. ఈ విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆదివారం గ్రామంలో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, ఎంఈవో హరిశ్చందర్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక నిర్మాణ పనులు ప్రారంభం

పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, డిసెంబర్ 7 : పరిగి మున్సిపల్ పరిధిలోని ఎస్సీ శ్మశాన వాటిక పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ ప్రారంభించారు. ఎర్రగడ్డపల్లి, సుల్తాన్‌నగర్ వాసుల కోసం ఎస్సీ శ్మశానవాటిక నిర్మాణ పనులు రూ.5లక్షలతో చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బొంబాయి నాగేశ్వర్, శ్రీనివాస్, వెంకటేశ్, నాయకులు మొగులయ్య, భీమన్న, యాదయ్య, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులకు న్యాయం చేయాలి

ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

వికారాబాద్, డిసెంబర్ 7 : విద్యాశాఖలో అత్యంత క్రియాశీలక విధులను నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులకు న్యాయం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కేతావత్ గంగ్యానాయక్ తెలిపారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సమగ్ర శిక్షా ఉద్యోగులు రెండో రోజు రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీని వెంట నే నెరవేర్చాలని... లేనిపక్షంలో ఈ నెల 10 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చి ఏడాది కావస్తున్నా ఇప్పటివరకు నెరవేర్చలేదని మండిపడ్డారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్న ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించి న్యాయం చేయాలన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని తెలిపారు. అనంతరం సమగ్ర శిక్షా ఉద్యోగులు డీఈవోకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మెసేంజర్ అధ్యక్షుడు శ్రీశైలం, జిల్లాలోని సమగ్ర శిక్షా అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

యాలాల, డిసెంబర్ 7 : తాండూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం సుబ్రహ్మణ్య స్వామి షష్టి మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో విశేష అభిషేకం, పల్లకీసేవను కనుల పండువగా నిర్వహించారు. అనంతరం సుబ్రహ్మణ్య స్వామి కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

రౌడీ షీటర్లకు సత్ప్రవర్తనపై అవగాహన

రౌడీ షీటర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్సైశంకర్

బషీరాబాద్, డిసెంబర్ 7 : బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు ఎస్సై శంకర్ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. శనివారం మండల పరిధిలోని 9 మంది రౌడీ షీటర్లకు సత్ప్రవర్తనపై అవగాహన కల్పించారు. గతంలో జరిగిన పరిణామాలను వదిలి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని, వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. గొడవలు పెట్టుకొని జైలుకెళ్లడం సరి కాదన్నారు. కుటుంబ సభ్యులకు మంచి పేరు తీసుకొచ్చేలా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.

కాంగ్రెస్ ఏడాది పాలన మోసపూరితమే

పరిగి : సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి

పరిగి, డిసెంబర్ 7 : కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తిగా మోసపూరితమేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి విమర్శించారు. శనివారం నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి పరిగి వరకు బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం పరిగిలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. 6 గ్యారెంటీలంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 66 మోసాలు చేసిందన్నారు. ఏడాది కాలంగా ఆరు గ్యారెంటీల అమలుపై చేసిందేమీ లేదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప, మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి గిరి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిట్ట పరమేశ్వర్‌రెడ్డి, ప్రహ్లాదరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రయ్య, సీనియర్ నాయకులు ఘనపురం వెంకటయ్య, ఏవీ రాములు, పెంటయ్య, రాముయాదవ్, యాదయ్య, అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, కో-కన్వీనర్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో నిర్లక్ష్యంపై బైక్ ర్యాలీ

కులకచర్ల : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించినందుకు బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు వెన్న ఈశ్వరప్ప, కరణం ప్రహ్లాద్‌రావు, నాయకులు గాదె మహిపాల్, సూర్యకాంత్, మహిపాల్, చంద్రలింగం, కాటన్‌పల్లి అంజిలయ్య, సంతోష్, జానకీరాం, కులకచర్ల సర్పంచ్ సౌమ్యా వెంకట్‌రాంరెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కులకచర్లలో శివాలయ నిర్మాణానికి విరాళం

ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న గుడాల వెంకటేశ్

కులకచర్ల, డిసెంబర్ 7 : కులకచర్ల మండల కేంద్రంలో నిర్మిస్తున్న శివా లయ నిర్మాణానికి గ్రామానికి చెందిన గుడాల వెంకటేశ్ రూ.5116 విరాళంగా అందజేశారు. శివాలయం నిరాణానికి తన వంతుగా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు రవి చంద్ర, వినోద్, కాశయ్య, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థుల ఎంపిక

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ తదితరులు

వికారాబాద్, డిసెంబర్ 7 : వికారాబాద్ జిల్లాకు చెందిన గురుకుల విద్యార్థులు సాఫ్ట్‌బాల్ క్రీడల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారని శివారెడ్డిపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ జేజే ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ నెల 5న ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-17లో సాఫ్ట్‌బాల్ క్రీడల్లో వికారాబాద్ జిల్లాలోని శివారెడ్డిపేటలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని తెలిపారు. ఈ పోటీల్లో 8మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో ఎన్ మహేశ్, ఏ ఉమేశ్, బీ కుశాల్ రాజ్, ఈ సాయి చరణ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఒకే పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాను, భాగ్య, జూనియర్ లెక్చరర్ రమేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

PUBLIC NOTICE

The general public are hereby cautioned that my client **Sri VASAVI DEVELOPERS / Registered Firm No. 1244/2018 rep by its Managing Partner Sri THOTA RAMBABU,** having its office at H.No. 11-14-261/18,A and B, Falt No. 403, Padmavathi Plaza, Chitra Layout, L.B. Nagar, R.R. District-500 074. That my client is the absolute owner and possessor of All that the lands admeasuring Ac. 0-1050 Gts., Ac. 03-08 Gts, Ac. 0-1050, Ac. 0-1050 Gts, Ac. 0-1050, Ac. 03-16 Gts, Ac. 0-1050 Gts, in SY.Nos. 332/LU1, 332RU1, 332RU, 332AA, 332A, 332VUU and 332/LU, totally admeasuring Ac. 07-36 Gts of Kurmidda Village, Yacharam Mandal, R.R. District. That my client after purchasing the same had converted the above land in to plots by taking all permissions required under law i.e., DTCP approved lay out and RERA permission. That being so one **M/s. DHATHRISREE TOWNSHIPS, Registered Firm 4032/2019 i) Sri Esari Naveen Kumar,** R/o. H.No. 8-1-6/15, Road No. 7, Padma Nagar Colony, Karmanghat, Saroornagar, R.R. District-500 035. **ii) Smt. Ponugupati Madhu Harisha** entered in to An agreement of sale dated 20/07/2024 with my client. The said **M/s. DHATHRISREE TOWNSHIPS rep by Managing Partners Sri Esari Naveen Kumar and Smt. Ponugupati Madhu Harisha** failed to honor the said agreement of sale dated 20/07/2024 by violating the terms and conditions stipulated in the said agreement of sale as such the same was **CANCELLED** by legal notice dated 25/10/2024 and a civil suit with **OS NO. 77 OF 2024 on the file of the Hon'ble XV TH ADDL DISTRICT JUDGE, R.R. DISTRICT AT: IBRAHIMPATNAM** is filed as such the said **M/s. DHATHRISREE TOWNSHIPS rep by Managing Partners Sri Esari Naveen Kumar and Smt. Ponugupati Madhu Harisha** has no right or what so ever in any manner and any transactions through it my client is not responsible as the said **M/s. DHATHRISREE TOWNSHIPS rep by Managing Partners Sri Esari Naveen Kumar and Smt. Ponugupati Madhu Harisha** is only an agreement holder and the same was cancelled perpetually for violating the terms and conditions and non performing the mandatory contractual obligations stipulated the said agreement sale dated 20/07/2024.

Therefore it is here by cautioned the general public not to enter into any kind of agreements or sale and any kind of dealing etc., with the said **M/s. DHATHRISREE TOWNSHIPS rep by rep by Managing Partners Sri Esari Naveen Kumar and Smt. Ponugupati Madhu Harisha** my client i.e., my client **VASAVI DEVELOPERS, Registered Firm No. 1244/2018 rep by its Managing Partner Sri THOTA RAM BABU** is not responsible. Hence this Public Notice.

Sd/- A.VIJAYBHASKER REDDY, Advocate
Shop No. 5, C.V. Complex, Above Bata Showroom,
Sagar Road, Hastinapuram-500 079.